బిసి కులగణన సక్రమంగా నిర్వహించాలి : ఐక్యవేదిక

సంగారెడ్డి మున్సిపాలిటీ ఫిబ్రవరి 10, ప్రభాత వార్త:

సోమవారం బీసీ ఐక్యవేదిక జిల్లా కార్యాలయంలో వివిధ కుల సంఘాల నాయకులు సమావేశమై రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ కుల గణన తప్పులతడకగా నిర్వహించారని, ప్రభుత్వం వెంటనే పునరాలోచించి బీసీ కులగనన స్పష్టంగా నిర్వహించి, కుల గణన వివరాలను వెల్లడించి బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని, రిజర్వేషన్ చట్టబద్ధత చేసిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ఐక్యవేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో బీసీ నాయకులు జి మణయ్య మేదర మహేంద్ర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మహేంద్ర రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున పాటిల్, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు మామిళ్ల నాగభూషణం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారాం, సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు కొప్పెరి వెంకట హరిహరికిషన్, కుమ్మర సంఘం రాష్ట్ర కార్యదర్శి కుమ్మరి సాయిలు తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నీటి సంపులో పడి యువకుడి మృతి

అల్లాదుర్గం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: ఓ రైస్ మిల్లులో నీటి సంపులో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. రాంపూర్ గ్రామానికి చెందిన గొండ్ల కృష్ణ గత కొన్ని సంవత్సరాలుగా అదే గ్రామంలోని ఉమా సంగమేశ్వర రైస్ మిల్లులో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడన్నారు. సోమవారం రైసు మిల్లులో ఉన్న నీటి సంపులో పడి మృతి చెందాడన్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి కృష్ణ మృతిపై అనుమానాలు వ్యక్తం చేశారు. రైసు మిల్లులోని సీసీ కెమెరాలు పని చేయడం లేదంటూ రైస్ మిల్లు యజమానులు చెబుతుండటంతో పలువురు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి సమీక్షిస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమ్తితం జోగిపేట ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

హరీష్‌రావు లేఖకు స్పందించిన కేంద్ర మంత్రి గడ్కరీ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

సిద్దిపేట-ఎల్కతుర్తి జాతీయ నిర్మాణలో భాగంగా సిద్దిపేట నియోజక వర్గ పరిధిలోని నంగునూర్ మండలం రాజ్‌గోపాల్‌పేట గ్రామం వద్ద సెంట్రల్ లైటింగ్, పుట్‌పాత్‌తో కూడిన డ్రైనేజీ ఏర్పాటు చేయాలని ఇటీవల మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి రాసిన లేఖకు స్పందించారు. రాజ్‌గోపాల్‌పేట గ్రామంలో సెంట్రల్ లైటింగ్, పుట్‌పాత్‌తో కూడిన డ్రైనేజీ ఏర్పాటుకు అధికారులను ఆదేశించి నట్లు తెలుపుతూ గడ్కరీ తిరిగి హరీష్‌రావుకు ఉత్తర్వుల లేఖ పంపారు. తన లేఖపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గడ్కరీకి హరీష్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.

హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం మార్నింగ్ వాక్

మార్నింగ్ వాక్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త : పట్టణంలో సోమ వారం ఉదయం రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్‌తోపాటు పరిసర ప్రాంతాలను పరిశీలించడంతో పాటు ప్రయాణికులు,స్థానికులతో ముచ్చటించారు. పట్టణ, నియోజకవర్గ సమస్యలను తెలుసుకున్నారు. పలు హోటల్‌ల వద్ద ఆగి టిఫిన్ చేస్తున్న వారితో కాసేపు ముచ్చటించి బస్టాండ్ పరిసర ప్రాంతాలలో జాతీయ రహాదారి పనుల్లో భాగంగా కొంత భాగం పోయే షాపులను పరిశీలించారు. ఈ మార్నింగ్ వాక్‌లో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బంక చందు,మాజీ కౌన్సిలర్‌లతో పాటు తదితరులు ఉన్నారు.

ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించాలి

జిల్లా కలెక్టర్ మను చౌదరి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : జిల్లాలో గ్రామ పంచా యతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రిపరేషన్‌లో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం కలెక్టరేట్‌లో డిపిఓ ఈ డిస్ట్రిక్ మేనేజర్‌తో కలిసి మొదటి విడత, రెండో విడత ఎన్నికల పోలింగ్ అదికారులు, ఆదర్ పోలింగ్ అధికారులను మండలాల వారీగా మొదటి విడత ర్యాండమైజేషన్ నిర్వహించి మొదటి విడత 14 మండలాలకు 2750 మంది పోలింగ్ అధికారులు,3342 మంది ఆదర్ పోలింగ్ అధికారులను, రెండో విడత 12 మండలాలకు చెందిన 2659 మంది పోలింగ్ అధికారులు, 3115 మంది ఆదర్ పోలింగ్ అధికారులు మొత్తం 11867 మంది అధికారులను కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ఎన్నికల విధులపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘానికి తాళం

తమ పేరిట ఖాతాలను తెరచి రుణం

ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త: సహకార సంఘం సిబ్బంది తమకు తెలవకుండా ఖాతాలను తెరచి రుణాలు తీసుకుని మోసం చేశారని మదూర్ రైతులు ఆరోపించారు. చిన్నశంకరంపేట మండల పరిధి మదూర్ సహాకరా సంఘం పరిధి రైతులు ఇటీవల ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ జాబితాలో మా పేరు లేదని సహకార సంఘం నిర్వాహకులను అడుగగా తమ పేరిట రూ.2లక్షల కంటే ఎక్కువ రుణం ఉందని సహకార సంఘం సభ్యులు తెలిపారు. తమకు రుణమాఫీ జరుగకపోవడానికి ప్రధాన కారణం సహకార సంఘం సభ్యులే అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంఘం కార్యాలయానికి సోమవారం తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయమై వార్త సహాకార సంఘం చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని అడుగగా సంఘంలో పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్ తప్పిదం వల్లే రైతులకు రుణమాఫీ జరగలేదని, రైతుల జాబితాను ప్రభుత్వానికి పంపే క్రమంలో ఆపరేటర్ తన వ్యక్తిగత పనులమీద కార్యాలయంలో రాలేదని, అందువల్ల రైతులకు రుణమాఫీ జరుగలేదని తెలిపారు. సహకార సంఘం పరిధిలోని 18 మంది రైతులు రూ.11.60లక్షల రుపాయల పంట రుణాన్ని తీసుకున్నారని తెలిపారు. ఎలాంటి ఖాతాలను తెరచి రుణం తిసుకోలేదని తెలిపారు. డీఎస్‌వో కరుణాకర్ వద్దకు సహాకార సంఘం డైరెక్టర్లం అందరం కలిసి వెళ్తున్నామని, రైతులు అక్కడికి రావాలని రైతులకు చెప్పినప్పటికి వారు రాకుండా కార్యాలయం వద్ద నిరసన తెలిపారని తెలిపారు. ఈ సమస్యకు ప్రధాన కారణం కంప్యూటర్ ఆపరేటర్ చేసిన తప్పె అని, సహాకార సంఘంలో ఎలాంటి అవినితి జరుగలేదని స్పష్టం చేశారు. ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తిసుకెళ్లానని, ఎలాంటి విచారణకైన తాను సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

సహకార సంఘానికి తాళం వేసి నిరసన తెలుపుతున్న రైతులు

నేషనల్ హైవే రోడ్డు పనులు సత్వరమే పూర్తి చేయాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

నేషనల్ హైవే రోడ్ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అధికారులను, కాంట్రాక్టర్‌ను అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నేషనల్ హైవే ఇంజనీర్, కాంట్రాక్టర్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి మాట్లా డారు. మెదక్-ఎల్కతుర్తి నేషనల్ హైవే నిర్మాణం లో భాగంగా సిద్దిపేట నుంచి జిల్లా పరిధి చివరి ప్రాంతం వరకు నేషనల్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేయాలన్నారు. హుస్నాబాద్ టౌన్ లో వాటర్ పైప్‌లైన్, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తిచేసి జంక్షన్ డెవలప్‌మెంట్ పనులు ప్రారం భించాలన్నారు. మున్సిపల్‌శాఖ అధికారులు కాం ట్రాక్టర్‌కు ప్రోత్సాహం అందించాలన్నారు. పందిల్లా వద్ద బ్రిడ్జి నిర్మాణం పనుల్లో మరింత వేగం పెంచాలన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయినా పనుల్లో స్ట్రెంచ్ వర్క్ వారం రోజుల్లో పూర్తి చేయా లన్నారు. పందిల్లా-కుచన్‌పల్లి వద్ద టోల్ గేట్ నిర్మాణానికి రెవెన్యూ అధికారుల సహకారంతో భూసేకరణ పనులు పూర్తి చేయాలన్నారు. రోడ్డు వెంబడి దేవాలయాల వల్ల కొంత పనులు ఆగడం, వాటిపై స్థానిక ప్రజలతో సానుకూలంగా చర్చించి పద్ధతి ప్రకారం షిఫ్ట్ చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో నేషనల్ హైవే పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికా ర్జున్, నేషనల్ హైవే ఇంజనీర్లు అనురాగ్, శ్రీనివాస్ రావు, కాంట్రాక్టర్ చందు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి

జోరుగా ఇసుక అక్రమ దందా

పట్టించుకోని యంత్రాంగం

తగ్గుతున్న భూగర్భ జలాలు

పంటలు ఎండిపోతాయని రైతుల ఆందోళన

బెజ్జంకి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :

మండలంలోని మోయతుమ్మెద వాగు ఇసుక అక్రమ రవాణాదారులకు కల్పవృక్షంగా మారి కాసుల వర్షం కురిపిస్తుందనడంలో అతిశయోక్తి లేదు. మండల పరిధిలోని తోటపల్లి, గాగిళ్లాపూర్ గ్రామ శివారులోగల మోయతుమ్మెద వాగు నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా రాత్రి పగలు అనే తేడ లేకుండా ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుకను తరలించి జన సంచారం లేని ప్రదేశాల్లో పదుల సంఖ్యలో నిల్వచేసి రాత్రి సమయాల్లో బొలేరో మినీ టిప్పర్ల లో పట్టణాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా మరి కొంత మంది అక్రమ రవాణా దారులు ఇండ్ల మధ్యలో ఇసుకను నిల్వ చేసి రాత్రి సమయంలో గుట్టుచప్పుడు కాకుండా పట్టణాలకు తరలిస్తున్నారు. ఇష్టారాజ్యంగ పరిమితికి మించి ఇసుకను తోడేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణ దందా జోరుగా సాగుతున్న అడ్డుకోవాల్సిన పోలీసు, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదన్న విమ ర్శలున్నాయి. ఇసుకను అక్రమంగా తరలిస్తుండడం తో వాగు చుట్టూ ఉన్న బావులు, బోరు బావుల్లో భూగర్భ జలాలు తగ్గిపోయి రైతులు ఆవేదన చెం దుతున్నారు. ఇసుక అక్రమ రవాణానకు అడ్డుకట్ట వేయకుంటే పంట పొలాలు ఎండిపోతాయని రైతులు అంటున్నారు.

సిపి ఆదేశాలు బేఖతారు...

జిల్లాలో ఎక్కడ ఇసుక అక్రమ రవాణా జరిగిన వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సీపీ డాక్టర్ అనురాధ సమీక్ష సమావేశాల్లో పోలీసు అధి కారులకు ఆదేశాలు జారీ చేస్తున్నా ఇక్కడి పోలీసు అధికారులు మాత్రం పట్టించుకోకుండా బేఖతారు చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు పోలీసుల కళ్లకు కొట్టొచ్చినట్లు కనబడుతున్న పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన పోలీసు, రెవెన్యూ అధికారుల పని తీరు చూస్తుంటే తమకేమీ పట్టదన్నట్లుగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికై పోలీసు, రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకొని రైతుల పంట పొలాలు కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అక్రమంగా డంప్ చేసిన ఇసుక

కరీంనగర్ కలెక్టరేట్‌లో నామినేషన్‌పత్రాన్ని అందచేస్తున్న యాదగిరియాదవ్

ఎమ్మెల్సీ బరిలో యాదగిరి యాదవ్

-కరీంనగర్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీని నామినేషన్ దాఖలు

రామచంద్రాపురం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: అదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సోమ వారం రామచంద్రాపురం మాజీ ఎంపిపి అధ్యక్షులు యాదగిరి యాదవ్ నామినేషన్‌ను దాఖలుచేశారు. కరీంనగర్‌లోని కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమోలా సత్పతి సమక్షంలో నామినేషన్‌ను అందచేశారు. ఈ సందర్భంగా యాదగిరి యాదవ్ మాట్లాడుతూ నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలోని పట్టభద్రుల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజండాగా ప్రచారం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. గతంలో గెలిచిన ఎమ్మెల్సీలు పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ఏనాడు కృషి చేయలేదని విమర్శించారు. కార్య క్రమంలో సందీప్‌రెడ్డి, నాగమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పోతిరెడ్డిపల్లిలో ఎస్సీ,ఎస్టీ కేసు విచారణ

చేర్యాల,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త

మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ ఎస్సీ,ఎస్టీ కేసు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ గ్రామస్థులతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రజలందరు కలిసి మెలసి ఉండాలని సూచించారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసు అధికారులకు తెలిపారు. అందుకు ప్రజలు కూడా సహకరించాలన్నారు. ఎక్కడైన ఎవరైనా అనుమానస్పధంగా కనిపిస్తే వెంటనే 100 డయల్‌కు గాని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కుగాని సమాచారం అందించాలన్నారు. ఏసిపితో చేర్యాల సిఐ శ్రీను,ఎస్సై నీరేష్,సిబ్బంది పాల్గొన్నారు.

పోతిరెడ్డిపల్లి గ్రామస్థులతో మాట్లాడుతున్న ఏసిపి సతీష్

స్థానిక ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మున్సిపాలిటీ
ఫిబ్రవరి 10, ప్రభాత వార్త:

స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎంపిటిసి, జెడ్‌పిటిసి, పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యత లను సమర్థవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలె క్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశమందిరంలో కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచా యతీ, ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల నిర్వహణకు ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసుకోవాలని సూచించారు. పోలింగ్ బూత్‌లు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్‌ఓలకు, ఏఆర్‌ఓలకు, పిఓలకు, ఏపిఓలకు మాస్టర్ ట్రైనీలచే శిక్షణ ఇవ్వ డం జరుకుతుందని చెప్పారు. శిక్షణలో నియమ, నిబంధనలపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్‌ఓ లు నోటిఫికేషన్ జారీచేసి, ఆరోజు నుండే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నోటిఫికేషన్‌లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసుకుంటే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటి లో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకుగల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని చెప్పారు. ఈ నెల 11 తేదీన ఆర్‌ఓలకు, ఏఆర్‌ఓలకు జహీ రాబాద్, నారాయణఖేడ్, సంగారెడ్డిడివిజన్లలోనూ, 12,13 తేదీలలో పిఓలకు, ఏపిఓలకు ఆయా మం డల ప్రధానకార్యాలయాల్లోను, 15 తేదీన ఎంపి టిసి, జెడ్‌పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ సంగమేశ్వర్ నామినేషన్ల ప్రక్రియ ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. సమీక్ష సమావేశం అదనపు కలెక్టర్(రెవెన్యూ) మాధురి, ట్రైనీ కల్లెక్టర్ మనోజ్, జడ్పీసీఈఓ జానకిరెడ్డి, డిపిఓ సాయిబాబా, ఎన్నికల నోడల్ అధికారులు, రెవెన్యూ డివిజినల్ అధికారులు, డివిజనల్ పంచా యతీ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికా రులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు చంద్రాగౌడ్

కులగణన సర్వేను రీ సర్వే చేయాలి

బిఆర్ఎస్ నాయకులు

నర్సాపూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : బీసీల రిజర్వేషన్లను తగ్గించేం దుకు ప్రయత్నం చేస్తూ అణగ దొక్కెందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్ను తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రగౌడ్ అన్నారు. సోమ వారం నర్సాపూర్‌లోని ఎమ్మెల్యే సునీతారెడ్డి నివాసంలో విలేకరుల సమా వేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 51 శాతం ఉన్న రిజర్వేషన్లు 46 తగ్గించిందన్నారు. కులగణన పేరుతో బీసీలకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. కులగనణ సర్వే పూర్తిగా తప్పులతడకగా మారిందని కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఆరోపిస్తు న్నట్టు తెలిపారు. బీసీలను అణగదొక్కి ఓసీలను పైకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఉన్న బీసీల కంటే బీసీలను తక్కువ చూపిస్తున్నారని అన్నారు. కుల గణన రీసర్వే చేయాలని వారు డిమాండ్ చేశారు. రీ సర్వే చేసిన అనంతరమే స్థానిక సంస్థల ఎన్నికలకు రావాలన్నారు

డంపింగ్ యార్డు ఏర్పాటును నిలిపివేయాలి

నర్సాపూర్ అటవీ ప్రాంతంలో ప్యారా నగర్ శివారులో ఏర్పాటు చేస్తున్న డంపు యాడ్ ను ప్రభుత్వం నిర్మాణ పనులను నిలిపివేయాలని టిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వమే ఈ డంప్ యార్డ్ ఏర్పాటు అనుమతి ఇచ్చిందని అధికార కాంగ్రెస్ పార్టీ అనడం విడ్డూరంగా ఉందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హాయంలోనే ఈ డంప్ యార్డ్ ఏర్పాటుకు భూమిని కేటాయించినట్లు తెలిపారు. ఈ డంపు యాడ్ ఏర్పాటులో టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రమేయం లేదన్నారు. ఈ డంప్ యార్డ్ కు వ్యతిరేకంగా టిఆర్ఎస్ నాయకులు సైతం అఖిలపక్షంగా ఏర్పడి పోరాడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్, మాజీ ఎంపీపీ హరికృష్ణ,భోగశేఖర్, రమణ గౌడ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, రింగుల ప్రసాద్,నాగరాజుగౌడ్, మాజీ సర్పంచ్ లుఅశోక్, సేనాధిపతి, నడిపి లావణ్య రవి, జితేందర్ రెడ్డి, పరమేశ్వర్‌రాజు,నాయకులు సుధాకర్‌రెడ్డి, బాస్కర్, మానయ్య, సూరారం నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్ధార్ ముందు బైండోవర్ చేసిన దృశ్యం

బైండోవర్ ఉల్లంఘించిన మహిళకు జైలుశిక్ష

బెజ్జంకి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : బైండోవర్ ఉల్లంఘించిన మహిళకు సోమవారం కరీంగనగర్ జైలుకు పంపించినట్లు హుస్నాబాద్ ఎక్సైజ్ సిఐ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ ఎక్సైజ్ పరిధిలోని బెజ్జంకి మండలం వడ్డెర కాలనీకి చెందిన సంపగి అరుణ గతంలో గుడుంబా తయారు చేయడంతో పాటు అమ్మకాలు సాగిస్తూ పట్టుపడగా తనను తహసీల్ధార్ ముందు బైండోవర్ చేశామని అయితే మరోసారి ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడనని చెప్పి వెళ్లి మళ్లీ గుడుంబా అమ్ముతూ పట్టుపడగా తిరిగి బెజ్జంకి తహసీల్ధార్ ముందు హాజరుపరచగా తహసీల్ధార్ శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు బైండోవర్ ఉల్లంగన కేసులో కరీంనగర్ జైలుకు పంపినట్లు వివరించారు. తమ ఎక్సైజ్ పరిధిలో ఎవరైనా గుడుంబా తయారు చేసినా,విక్రయించిన,బెల్లం పటికలు సరఫరా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబందనలు ఉల్లంగించే వారిపై పిడి యాక్టు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ దామోదర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

కొమురవెల్లిలో వీధి కుక్కల స్వైర విహారం చిన్నారిపై దాడి

కొమురవెల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :

కొమురవెల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఆదివారం వడ్డూరి శ్రీనిధ్ అనే చిన్నారిపై వీధి కుక్కలు దాడిచేయడంతో తీవ్రంగా గాయ పడ్డాడు. శ్రీనిధ్‌ని చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. దీంతో గ్రామంలో వీధి కుక్కలను అదుపుచేయాలని కోరుతు సోమవారం గ్రామ పంచాయతీ కారోబార్‌కి వినతిపత్రం అందజేశారు. వీధి కుక్కలు, పందుల బెడద నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో యువ కులు గజ్జె అశోక్,ఎర్పుల శ్రీనివాస్, గొల్లపల్లి అంజనేయులు, సానాది కరుణాకర్, పొట్లచెరువు బాబు, కొయ్యడ సంజీవులు, ఎక్కలదేవి వినయ్, సార్ల వినయ్, బైరి హరీష్, గుండా మహేష్, దొడ్ల ప్రవీణ్, సానాది నరేష్ పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఎలక్ట్రానిక్స్ దుకాణం దగ్ధం

జహీరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: పట్టణంలోని అంబేద్కర్ విగ్ర హం ఎదురుగాగల శంకర్ ఎలక్ట్రానిక్స్ దుకాణంలో సోమవారం తెల్లవారు జాము 4 గంటల ప్రాంతంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో దుకాణంలోని ఎలక్ట్రానిక్స్ వస్తువులతో పాటు ఇతర సామాగ్రి కాలిబూడిదయింది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు దుకాణం వద్దకు చేరుకుని షెట్టర్లు పగలకొట్టి మంటలను అదుపు లోకి తెచ్చారు. దుకాణం కాలిపోయిన సంఘటనలో రూ. 30 నుంచి రూ. 40 లక్షల విలువ గల సామాగ్రి కాలిపోయినట్లు బాధితులు శంకర్ పేర్కొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో దగ్గమైన శంకర్ ఎ

ఘనంగా శివపార్వతుల కళ్యాణం



శివపార్వతుల కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామంలో శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివారి కళ్యాణోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారంరాత్రి స్వామివారి ఉత్సవమూర్తుల ఊరేగింపును నిర్వహించారు. సోమవారం స్వామివారి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. గ్రామ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని పెద్దలు స్వామివారిని వేడుకున్నారు. కళ్యాణోత్సవంలోపాల్గొన్న భక్తులు తమమొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో అందె బద్రప్ప, బాలింగం, జ్యోతిర్నింగం, మహేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆమనగల్లు వాలీబాల్ తొలి సీజన్ సక్సెస్

విజేతలకు బహుమతులు అందజేస్తున్న పాపిశెట్టి రాము

ఆమనగల్లు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: ఆమనగల్లు వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ ప్రీమియం లీగ్ తొలిసీజన్ విజయవంతమైంది. లీగ్‌లో 10జట్లు పాల్గొని ప్రతిమ్యాచ్ రసవత్తరంగా తలపడ్డాయి. ఆమనగల్లు ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో రెండురోజులపాటు జరిగిన వాలీబాల్ ప్రీమియర్ లీగ్‌లో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో స్ట్రైకర్స్ జట్టు లోకల్ స్టార్స్ జట్ల మధ్య హోరాహోరీగా జరిగింది. చివరికి లోకల్ స్టార్స్ జట్టుపై స్ట్రైకర్స్ జట్టు విజయం సాధించి వాలీబాల్ ప్రీమియర్ లీగ్ తొలి సీజన్ విజేతగా నిలిచి కప్పును సొంతంచేసుకుంది. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన ముగింపు కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకులు పాపిశెట్టి రాము, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేష్, బిఆర్ఎస్ నేత ఎనుముల రమేష్, సీనియర్ క్రీడాకారులు మనోహర్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై బహుమతులను ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు లండన్ జగన్(జెఎస్), పవన్‌కళ్యాణ్, ఆమనగల్లు అంబేద్కర్ యువజనసంఘం అధ్యక్షుడు వగ్గుమహేష్, ఎనుముల రమేష్, కోరే మహేందర్, ఆర్గనైజర్లు గోరటి దేవేందర్, కోరే రవి, సురేష్, చాంద్‌పాషా, గౌస్, భరత్, మల్లేష్, వెంకట్, క్రీడాకారులు, ప్రేక్షకులు పాల్గొన్నారు.

ఎస్సై యాదయ్యకు సన్మానం

ఎస్సై యాదయ్యను సన్మానిస్తున్న ఆమనగల్లు ఎస్ఐ బి.వెంకటేశ్

ఆమనగల్లు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: ఆమనగల్లు పోలీస్‌స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహించి సబ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన యాదయ్య ఆర్.జి.ఐ. అవుట్‌పోస్ట్ ప్రాంతానికి బదిలీ అయ్యారు. బదిలీపై వెళుతున్న యాదయ్యకు సోమవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో వీడ్కోలుసమావేశం నిర్వహించారు. ఆమనగల్లు పోలీస్ స్టేషన్‌లో యాదయ్య అందించిన సేవలను కొనియాడారు. ఈసందర్భంగా ఎస్ఐబి వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతి మరింత బాధ్యతలను పెంపొందిస్తుందని తెలిపారు. అంతకుముందు సహోద్యోగులతో యాదయ్యకు ఘనసన్మానం లభించింది. శాలువాలు పూలమాలలతో సత్కరించి తమమధ్య ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ మురళీధర్‌రెడ్డి పోలీసులు మల్లేష్, ఇబ్రహీం, ప్రతాప్, జగన్, పుష్ప, శశికళ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సేవకుడి చూపు.. రాజకీయాల వైపు

-అందరి నోట.. సదర్ శ్రీనుయాదవ్

నందిగామ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: మంచి సామాజిక దృక్పథం కలిగి కుల, మత, ప్రాంతీయ భేదం లేకుండా గ్రామప్రగతికి తనవంతు చేయూతనందిస్తూ ప్రజలమన్ననలు అందుకుంటున్నారు నందిగామ గ్రామానికిచెందిన మండల సదర్ ఉత్సవకమిటీ అధ్యక్షుడు కేశమోని శ్రీనుయాదవ్. మంచి సామాజిక స్పృహ కలిగి సేవల్లో దూసుకుపోతూ జనం మెచ్చిన యువనేతగా ఎదిగిన సదర్ శీను చూపు రాజకీయాలవైపు పడిందనే ఊహగానాలు వినిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ప్రభుత్వం ఖరారు చేసిన విషయం విదితమే. ఈనేపథ్యంలో సదర్ శ్రీను రాజకీయలో ఆరంగేట్రం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆయన రాజకీయాలవైపు అడుగులు వేస్తున్నారన్న గుసగుసలు జనంలో వినిపిస్తున్నాయి.

కీసరగుట్ట ట్రస్ట్‌బోర్డు సభ్యురాలికి సన్మానం



కీసరగుట్ట ట్రస్ట్‌బోర్డు సభ్యురాలు అనితను సన్మానిస్తున్న వజ్రేశ్‌యాదవ్

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యురాలిగా నియమితులైన సగ్గు అనితను సోమవారం టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ సన్మానించారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన మాజీఎంపిటిసి సభ్యురాలు-మహిళా కాంగ్రెస్ రాష్ట్రకార్యదర్శి సగ్గు అనితహిమాకర్‌ను ప్రభుత్వం కీసరగుట్ట ట్రస్టుబోర్డు సభ్యురాలిగా నియమించడంతో ఆమెను వజ్రేశ్‌యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి అనిత టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ మాజీఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీచైర్‌పర్సన్ ముల్లి పావనిజంగయ్యయాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధా కృష్ణ, ఉపాధ్యక్షులు కోరుబొతు నాగరాజు, డిసిసికార్యదర్శి ఉల్లి అంజనేయులు, మున్సిపల్ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, మండల మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు పైళ్ల లతరెడ్డి, పోచారం మున్సిపల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్ర మాధవి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల నిమిత్తం స్థలాల పరిశీలన

ఆమనగల్లు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో సోమవారం కమిషనర్ శంకర్‌నాయక్ విస్తృతంగా పర్యటించారు. ఏఈతో కలిసి ఆయన ఆయా వార్డులలోని సమస్యలను గుర్తించడమే కాకుండా, కొత్తగాచేపట్టబోయే సిసిరోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణాల ఆవశ్యకతను గుర్తించేందుకు పలు వీధులను పరిశీలించారు. శ్రీకాంత్ కాలనీ, కళ్యాణిగార్డెన్స్, శివాయంనగర్‌కాలనీ, ఉదయ్ నగర్‌కాలనీ, మసీదుకాలనీ, ప్రతిభానగర్‌కాలనీతో పాటు ఇతరకాలనీల్లో వారు పర్యటించారు. ఆయా ప్రాంతాలలో ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కమిషనర్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని చెప్పారు. దశల వారీగా అన్ని వీధులలో సిసిరోడ్ల నిర్మాణం, అవసరమైన చోట అంతర్గత మురుగుకాల్వల నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది షర్పు, రామకృష్ణ, పర్వతాలు, కాలనీవాసులు ఖాదర్, వెంకటేష్, రహీం. కరీం, మల్లేశ్‌నాయక్, గడియారం రాములు, మహబూబ్ అలీ, ప్లంబర్ శీను ఉన్నారు.

అభివృద్ధి పనుల నిమిత్తం స్థలాలను పరిశీలిస్తున్న కమిషనర్ శంకర్‌నాయక్

పల్లె దవాఖానా వైద్యుల క్యాలండర్ ఆవిష్కరణ

క్యాలండర్‌ను ఆవిష్కరించిన డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డా.శోభారాణి, జిల్లా అధికారులు, జిల్లా అధ్యక్షులు డా.టి.వెంకన్న

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో పల్లె దవాఖానాల వైద్యుల అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సోమవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో జిల్లా పల్లెదవాఖానాల అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శోభారాణి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, జిల్లా స్టాఫ్ పాల్గొనటం జరిగింది. ఆతరువాత జిల్లా పల్లెదవాఖానాల అసోసియేషన్ నూతన కమిటీని వైద్యులు ఎన్నుకున్నారు. జిల్లా అసోసియేషన్ కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ డి.వెంకన్న, జనరల్ సెక్రటరీగా డాక్టర్ శంకర్‌నాయక్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ టి.భవాని, ఉపాధ్యక్షులుగా డాక్టర్ కుమార్, డాక్టర్ సాయిలను ఎన్నుకున్నారు. అదేవిధంగా దీనిలో డాక్టర్ ప్రతిభ, డాక్టర్ జయశీల, డాక్టర్ రూప పలువురు వైద్యులు పాల్గొన్నారు. క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని, అదేవిధంగ జిల్లా పల్లెదవాఖానాల అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకోవటం జరిగిందన్నారు. ఈసందర్భంగ జిల్లా పల్లెదవాఖానాల అసోసియేషన్ నూతన అధ్యక్షులు డాక్టర్ డి.వెంకన్న మాట్లాడుతూ జిల్లా కమిటీని కొత్తగా ఎన్నుకోవటం జరిగిందని దీనికి అధ్యక్షులుగా తనను ఎన్నుకున్నందుకు తోటి వైద్యులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ, వైద్యులకు అందుబాటులో ఉంటూ వృత్తిపరమైన సమస్యలుకూడ పరిష్కరించుకోవటానికి అందరి సహకారంతో కృషి చేస్తానని డాక్టర్ డి.వెంకన్న అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు జిల్లా వైద్య అధికారులు, పల్లె దావాఖానాలు డాక్టర్లు, డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఇమామ్‌లకు పట్టాలు అందజేస్తున్న నేతలు

తాండూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి, రాష్ట్ర సిఎం సోదరుడు, కోడంగల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిలు వేరు వేరుగా మాట్లాడారు. సోమవారం తాండూరులో వ్యాపారి ముజీబ్‌ఖాన్ ఆధ్వర్యంలో సయ్యిదునాఅలీ మజీద్ ప్రారంభోత్సవ కార్యక్రమంతోపాటు 52మంది ఇమామ్‌లకు ఇళ్లపట్టాల పంపిణీకార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అథితులుగా తెలంగాణ రాష్ట్ర చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి, రాష్ట్ర సిఎం సోదరుడు, కోడంగల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. తాండూరు ప్రాంతాన్ని కోడంగల్ తరహాలో అభివృద్ధి చేస్తామని అన్నారు. తాండూరులో పెండింగల్‌లో ఉన్నసమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని తెలిపారు. మైనార్టీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. వ్యాపారి ముజీబ్‌ఖాన్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, మాజీ డిపిసి సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మాజీ జెడ్పిటిసి ధారాసింగ్, మైనార్టీ నాయకులు, మతపెద్దలు, వివిదసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మజీద్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



మజీద్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: తాండూరు పట్టణంలో మస్జిద్‌ఈ సయ్యేదనఅలీ, ముజీబ్‌ఖాన్ ఆధ్వర్యంలో మజీద్ ప్రారంభోత్సవం సోమవారం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యతిథిగా కొడంగల్ ఇన్చార్జి తిరుపతిరెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డితో పాటు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. ముస్లీం మత గురువులకు ఇంటి స్థలాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు, ముస్లీం మతపెద్దలు పాల్గొన్నారు.

విషపురుగుల స్వైర విహారం

ఊరి మధ్యలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కల దృశ్యం

నందిగామ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: మండలకేంద్రమైన నందిగామ పీర్లకొట్టంవద్ద ఏపుగాపెరిగిన పిచ్చిమొక్కలను తొలగించాలని కాలనీవాసులు అధికారులకు మొరపెట్టుకున్నారు. పురాతనమైన, శిథిలమైన ఇంటిని కూల్చివేసిన ప్రదేశంలో పనికిరాని పిచ్చిమొక్కలు ఏపుగాపెరిగి విషపురుగులకు నిలయంగా మారిందని, ఎప్పుడు ఏకీడు సంభవిస్తుందోనని అనుక్షణం భయపడుతున్నట్లు విచారం వ్యక్తంచేస్తున్నారు. చుట్టుపక్కల వారు పనికిరాని వస్తువులను, పాచి పదార్థాలను పారబోయడంతో దుర్గంధం వెదజల్లడమే కాకుండా, ఈగలకు, దోమలు వృద్ధిచెందుటకు అనుకూలంగా మారిందన్నన్నారు. జనావాసాల మధ్య పిచ్చిమొక్కలను తొలగించాలని ఆయా కాలనీవాసులు మొరపెట్టుకున్నారు.

రుక్మిణి, సత్యభామ శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం

ఆలయంలో వైకుంఠోత్సవం నిర్వహిస్తున్న ధర్మకర్తలు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం ఆలయంలో పుణ్యాహవచనము, గీతాహవనము, కర్మ, సన్యాస, ఆత్మసంయమన, విజ్ఞాన అధ్యాయముల హవనము. లఘుపూర్వాహతి, మంటపప్రాకారసేవ, వైకుంఠోత్సవం (పరమపదోత్సవం) తదితర పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు అంబారీపేట్ వంశస్థుల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తుండగా మంగళవారం వేణుగోపాలస్వామిని గ్రామంలో పల్లకిపై ఊరేగించి ఉదయం 11గంటలకు ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో రుక్మిణీ, సత్యభామ, శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం (లగ్నము) నిర్వహించేందుకు ధర్మకర్తలు తగిన ఏర్పాట్లుచేస్తున్నారు. పలువురు దంపతులు స్వామికళ్యాణంలో పాల్గొంటున్నారని భక్తులు అధికసంఖ్యలో వచ్చి కళ్యాణం తిలకించాలని ధర్మకర్తలు కోరారు.

విశ్వకర్మ మహిళల అవగాహన సదస్సు

ఉప్పల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: శ్రీవిరాట్ విశ్వకర్మ మహిళా, యువజన పెడరేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి రామంతాపూర్, హబ్సిగూడ కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అకారపు అరుణ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీవాణి, చేతన మాట్లాడుతూ విశ్వకర్మ మహిళలకు అన్ని విధాలుగా చేయూత అందిస్తామని తెలిపారు. విశ్వకర్మలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. విశ్వకర్మ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని, వారికి తగు చేయూత అందిస్తామని తెలిపారు. విశ్వకర్మ మహిళాసంఘం అధ్యక్షురాలు నాగలక్ష్మి, ఉపాధ్యక్షురాలు అవంతి, కోర్ కమిటి సభ్యులు, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

పదవిలో ఉన్న వారికి సేవాభావం వుండాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: పదవి అధికారం చెలాయించేందుకు కాదని వారిలో సేవాభావం కళలు సాహిత్యంపట్ల అభిమానం వుంటే సమాజం గొప్పగా ఉంటుంది అని విశ్రాంత ఐఏఎస్ అధికారి, పూర్వ ప్రభుత్వసలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. భారతరాష్ట్రపతి కార్యాలయంలో అధికారిగాకన్నా తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వణాధికారిగా ఎంచుకోవటంతో ఎందరో కళాకారులకు సేవ, సహాయంచేసే భాగ్యంలభించిందని అయన సంతోషం వ్యక్తంచేశారు. శ్రీత్యాగరాయగానసభ నిర్వహణ జరుగుతున్న డాక్టర్ కెవి రమణ జన్మదినవేడుకలు సందర్భంగా గానసభ ప్రధానవేదికపై సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభ నిర్వహణలో ప్రభుత్వ పూర్వసలహాదారు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి జన్మదినోత్సవాల సందర్భంగా ఐదు రోజుల పాటు సంగీత, సాహిత్య కార్యక్రమాలలో భాగంగా మిమిక్రీ,మ్యాజిక్, మైమ్ కళాప్రదర్శనలుతో పాటు మాధవీశర్మ, అనీల శిష్యబృందం నృత్య ప్రదర్శన కన్నులపండుగగా జరిగాయి.

గానసభ అధ్యక్షుడు విఎస్.జనార్దన మూర్తి అధ్యక్షతన జరిగిన ఈసభాకార్యక్రమంలో డాక్టర్ రమణాచారి మాట్లా డుతూ తొలి రోజుల్లో నాటకాలలో వేషాలు వేసినా జీవితంలో నాటకాలు వేయటం రాదని అన్నారు. ప్రతి వారిలో కళా రూపం వుంటుందని, దానిని వెలుగులోకి తీయాల్సిన బాధ్యత పెద్దలదేనని అన్నారు. సంగీతం నాట్యం వంటి కళలు నేర్చుకోవటానికి చాలా కాలం పడుతుంది అనీ మైమ్ మిమిక్రీ మ్యాజిక్ తక్కువ సమయంలో నేర్చుకోవచ్చు అన్నారు. అర్‌సిఎం రాజు తన గళంతో సినీ పరిశ్రమలో వెలుగుతున్నారని, అలాగే చొక్కాపు వెంకటరమణ, జెన్నీవంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. గానసభ సరస్వతీ నిలయం, దైవ సన్నిధిలో వున్న భావన కలుగుతుందన్నారు. కళాజనార్ధనమూర్తి మాట్లాడుతూ రమణాచారి పుట్టినరోజున ఫిబ్రవరి నెల మొత్తం కళాకారులకు పండుగరోజు అన్నారు. అయన పదవీలోవున్న కాలంలో ఏపార్టీ పక్షం కాదని ప్రజా పక్షం అని చెప్పారు. రమణాచారి జన్మ దినం ప్రతి సంవత్సరం గాన సభ వివిధ కళాప్రక్రియలకు వేదిక కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

వ్యక్తి అదృశ్యం

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త: వివాహానికి వెళ్తున్నానని చెప్పి వ్యక్తి అదృశ్యమైన సంఘటన మండల పరిధి మల్లుపల్లిలో సోమవారం చోటు చేసుకుంది. చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... మల్లుపల్లి గ్రామానికి చెందిన అరికెల సత్యనారాయణ వారం రోజుల క్రితం గత సోమవారం భాగ్యనగరంలో బంధువుల వివాహానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లాడు. వారం రోజులు గడిచిన ఇంటికి తిరిగి రాకపోవడంతో బందువుల ఇంటి వద్ద గాలించిన ఆచూకీ లభించలేదు. ఫోన్ చేసిన స్పందించకపోవడంతో భార్య బుచ్చమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బుచ్చమ్మ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సిఎం సహాయనిధి చెక్కుల అందజేత

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: సిఎం రిలిఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సాన సత్యనారాయణ అన్నారు. సోమవారం నాడు గవ్వలపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు లబ్దిదారులకు 2లక్షల రుపాయల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగా నరేందర్, నాయకులు పడాల శ్రీనివాస్, యాదవరావు తదితరులున్నారు. అలాగే మండల పరిది శాలిపేట పంచాయతీ శాలిపేట గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు.

ఆర్థిక సహాయం అందజేత

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త: మండల పరిధి గజగట్లపల్లి గ్రామానికి చెందిన లింగయ్య అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మైనంపల్లి స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షుడు మైనంపల్లి హనుమంతరావు రూ.5వేల రుపాయలను పంపగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబానికి అందించారు. రాఘవులు, సిద్దిరాములు, ప్రవీణ్,సతిష్, లక్ష్మణ్, శివకుమార్, వెంకటయ్య ఉన్నారు.

శివ నామస్మరణతో మార్మోగిన తుక్కాపూర్

కొల్చారం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: కొల్చారం మండల పరిధిలోని పుక్కాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మహా పడిపూజ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తుక్కాపూర్ గ్రామ సన్నిధానం గురుస్వామి శ్రీశైలం, సన్నిధానం స్వాములు, ఇతర గ్రామల స్వాములు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్, సతీష్ కుమార్, క్రిష్ణ(కిట్టు), మహేందర్‌లు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పూజా కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన వారికి, ఆర్థిక సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ సన్నిధానం స్వాములు ధన్యవాదాలు తెలియజేశారు.

పాదయాత్రికులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్ టౌన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి పండరీపూర్ పాదయాత్ర ఘనంగా పూర్తి చేసుకున్నవారిని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నారాయణఖేడ్ పట్టణంలో పండరీపూర్ విఠలేశ్వర స్వామి భక్తులు శ్రీకరణ్ గజేంద్ర భారతి మహారాజ్ ఆశ్రమానికి ఒక ఎకరం 20 గుంటల భూమిని కేటాయించి బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పెడ్లను మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. మాజీ జడ్పీటిసి సభ్యులు లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మాజీ ఎమ్మెల్యేకు స్వామి చిత్రపటాన్ని బహూకరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో నాయకులు కిష్టయ్య, మల్గొండ అంజాగౌడ్, భీమన్న, ప్రశాంత్ సాగర్, శంకర్‌నాయక్, మాజీ సర్పంచ్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి : సౌందర్య

అడ్డగుట్ట,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ, మంచినీటి సమస్యలు పరిష్కరించా లని కోరుతూ సోమవారం అడ్డగుట్ట బిజెపి అధ్యక్షురాలు గాజుల సౌందర్య ఆధ్వర్యంలో జలమండలి జిఎం వినోద్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ వచ్చే వేసవిలో అడ్డగుట్టలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని,అదే విధంగా పాడైన బోర్‌వెల్స్‌కు మర మ్మత్తు చేపట్టాలని,డ్రైనేజీ ఏరులై పారకుండా చర్యలు తీసుకో వాలని తుకారాంగేట్ చౌరస్తా, రియోపాయింట్, సాయి నగర్ పరిసర ప్రాంతాల్లో నూతన మంచినీటి పైప్‌లైన్లు ఏర్పాటు చేయా లని జిఎం దృష్టికి తెచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఏఈ శ్రవంతి, బిజెపి నాయకులు శివలింగం, పి.క్రిష్ణ, హంసరాజ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

కబీర్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా జోసఫ్

యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : ప్రతి రెండు సంవత్సరాల కొకసారి జరిగే బస్తీ ఎన్నికల్లో భాగం గా మోతీనగర్ ప్రాంతంలోని కబీనగర్‌లో సంక్షేమ సంఘం ఎన్నికల్లో ముగ్గురు పోటీచేశారు. బస్తీలో మొత్తం 351 ఓట్లు ఉండగా 347 ఓట్లు పోలయ్యాయి. నాలుగు ఓట్లు చెల్లలేదు. జోషఫ్‌కు 250 ఓట్లు పోలవగా లక్ష్మినారాయణకు 75 ఓట్లు పోలయ్యాయి మరో అభ్యర్థి నీరజ్‌కుమార్‌కు 22 ఓట్లు పోల య్యాయి. నూతన అధ్యక్షునిగా గెలుపొందిన జోషఫ్‌కు ఎన్నికల అధికారి సురేందర్‌గౌడ్, అసిస్టెంట్ అధికారి కరణ్‌లు నియామక పత్రాన్ని అందజేశారు.

ప్రతి మహిళకు శారీరక దృఢత్వం అవసరం : డా. గురవారెడ్డి

**బేగంపేట ఫి

టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డిని సన్మానిస్తున్న పార్టీ శ్రేణులు

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం

టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మలజగ్గారెడ్డి

సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రోజు రోజుకూ ప్రజలు మరింత విశ్వాసిస్తున్నారని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలజగ్గారెడ్డి అన్నారు. హైదారాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తున్న క్రమంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్ ఆధ్వర్యంలో పొన్నాల దాబాల వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డిని పార్టీ శ్రేణులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులనే ఆశీర్వాదిస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, నాయకులు బొమ్మల యాదగిరి, తప్పెట శంకర్, గ్యాదరి మధు, గయాజుద్దీన్, మెరుగు రాజు, కలీం, షాబుద్దీన్, ప్రవీణ్,, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మదన్‌మోహన్‌రెడ్డి

మాట్లాడుతున్న మధన్‌మోహన్‌రెడ్డి

హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ నాయకులు రానున్న స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవడంతో పాటు గత అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ ఎదుర్కొన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలని ఆ పార్టీ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు గంగం మధన్‌మోహన్‌రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని గాంధీనగర్ లో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజల సమస్యల పట్ల పార్టీ నాయకులు పోరాటాలు నిర్వహించడంతోపాటు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను విస్మరించిన విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యం చేయాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు కాంగ్రెస్‌పై వ్యతిరేకంగా ఉన్నారని ప్రజల వ్యతిరేకతను స్థానిక సంస్థల ఎన్నికల ద్వార తెలిపి ప్రభుత్వం కళ్లు తెరిపించాలన్నారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, మండల కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి,పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సంపత్, నాయకులు రమేష్, రవీందర్,బాలరాజు, రాంచంద్రం, సుధాకర్, అంజయ్య, వెంకటయ్య ఉన్నారు.

'పరీక్షా పే చర్చ'ను తిలకించిన విద్యార్థులు



నరేంద్రమోడి పరీక్ష పే చర్చ కార్యక్రమాన్ని తిలకిస్తున్న విద్యార్థులు

వర్గల్, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త): ప్రధాని నరేంద్రమోడి సోమవారం నిర్వహించిన పరీక్ష పే చర్చ కార్యక్రమాన్ని వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థినీ, విద్యార్థులు తిలకించినట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ దాసి రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు తిలకించడానికి విద్యాలయ ఎంపి హాల్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతి జనవరి నెలలో నిర్వహింపబడే ఈ కార్యక్రమాన్ని వీక్షించి విద్యార్థులు ఎంతో నేర్చుకుంటున్నట్లు పేర్కొన్నారు. పరీక్షలను ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవడానికి నరేంద్రమోడి ఎన్నో మెలకువలను తెలియజేశారని, టైం మేనేజ్మెంట్, సమతుల ఆహారం తీసుకోవడం, సరైన నిద్ర యొక్క ఆవశ్యకత గురించి చక్కగా వివరించినట్లు తెలిపారు. ఈ పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి ఇతరులతో పోటీ పడడం కన్నా తనతో తాను పోటీపడి తన లక్ష్యాలను నిర్దేశించుకొని జీవితంలో ముందుకు సాగాలని నరేంద్రమోడి ఆకాంక్షించినట్లు తెలిపారు. జీవితమంటే పరీక్షలే కాదని అది కేవలం ఒక భాగం అని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ఉప ప్రధానాచార్యులు రమేష్ అంచూరి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో అధిక స్థానాలు గెలుచుకోవాలి

-మైనంపల్లి హనుమంతరావు

ములుగు, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త): త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకోవడం కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సూచించారు. సోమవారం ములుగు మండలం వంటిమామిడికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భద్రయ్య తల్లి మృతి చెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద ఉన్నా నేను అందుబాటులో ఉంటానన్నారు.ఆయన వెంట పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు, కాంగ్రెస్ తాజా మాజీ అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్‌గుప్త, మాజీ సర్పంచ్‌లు భూపాల్‌రెడ్డి, నయూమొద్దీన్, నల్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఛలో ఇందిరా పార్కుకు తరలివెళ్లిన ఆర్ఎంపి,పిఎంపిలు

కొమురవెల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : రాష్ట్రంలో జరుగుతున్న తెలంగాణ మెడికల్ కౌన్సిల్ దాడులకు నిరసనగా తెలంగాణ గ్రామీణ వైద్యుల సమాఖ్య ఆధ్వర్యంలో హైదారాబాద్‌లోని ఇందిరా పార్కువద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి చేర్యాల, కొమురవెల్లి మండలాల ఆర్ఎంపి, పిఎంపి అధ్యక్షులు చింతల గణేష్, నాగుపల్లి కనకయ్యల ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఆర్ఎంపి, పిఎంపిలను నకిలీ వైద్యులుగా చిత్రీకరించి తమపై దాడులను చేస్తున్నారని దాడులను వెంటనే నిలిపివేయాలన్నారు. తమ హక్కుల సాధనకు ఆందోళనలు చేస్తామన్నారు. 429 జీవోను వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంపి, పిఎంపిలు రంగారి యాదగిరి, జనగాం సత్యనారాయణ, గొట్టిముక్కల వెంకటేష్, శనిగరం రాజు, బచ్చల మల్లేశం, కందుల శివకుమార్, తవుట సురేష్, స్వర్గం రాజేష్ తదితరులు ఉన్నారు.

ధర్నాకు తరలివెళ్లిన ఆర్‌పిఎంలు

తమ్ముడి హత్య కేసులో అక్క కుటుంబం అరెస్ట్

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : భూమి కోసం తమ్ముడిని చంపిన హత్య కేసులో అక్క కుటుంబీకులను అరెస్టు చేసి సోమవారం రిమాండ్‌కు తరలించారు. సిద్దిపేట ఏసీపీ త్రీ టౌన్ లో సీఐ విద్యాసాగర్‌తో కలిసి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 7న సేలంపు గ్రామ శివారులో రహదారి నుంచి దర్గా వెళ్లే దారిలో అట్లగుట్ల దగ్గర రోడ్డుపై అనుమానాస్పదంగా ఓ వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించగా మృతుడు చేర్యాల మండలం ఆకునూర్ గ్రామానికి చెందిన దొండకాయల కనకయ్యగా హత్యకు గురైనట్లు తెలిపారు. కనకయ్యకు ఇద్దరు తమ్ముళ్లు, ఒక అక్క ఉన్నారని తెలిపారు. తల్లిని సరిగా చూడడం లేదని కనకయ్య అక్క దోమలోనిపల్లి చెందిన అబ్బు యాదవ్వ తల్లి బాగోగులు చూసుకుంటూ తల్లి పేరున ఉన్న భూమిని సోదరులకు తెలియకుండా 3.03 గుంటల భూమిని తన పేరున రిజిస్ట్రర్ చేయించుకున్నటు వివరించారు. విషయం తెలిసిన తమ్ముళ్లు వేరే జీవనధారం లేక భూమిని తిరిగి ఇవ్వమని అడగగా యాదవ్వ పట్టించుకోలేదని తెలిపారు. యాదవ్వ భర్తన లింగంతో కలిసి భూమిని ఇతరులకు అమ్మినట్లు చెప్పారు. భూమి కొనుగోలు చేసిన వ్యక్తి కడీలు పాతుకోవడానికి వచ్చిన వారిని అడ్డుకోవడంతో పెద్ద తమ్ముడు కనకయ్యపై అక్క కక్ష పెంచుకుందన్నారు. ఈ క్రమంలో మర్పడగ గ్రామంలో

వివరాలను వెల్లడిస్తున్న ఎసిపి మధు

అక్క బిడ్డ పిండి కవిత దగ్గరికి వెళ్లి భూమి విషయం వివరించినట్లు తెలిపారు.కవిత తండ్రి లింగం, తమ్ముడు కృష్ణమూర్తికి ఫోన్‌లో వివరించారు. దోమలోనిపల్లిలోగల వ్యవసాయ బావి వద్ద మాట్లాడుకుందామని అక్క యాదవ్వ(58),బావ లింగం(65), అల్లుడు కృష్ణమూర్తి(38), కోడలు కవిత(40), మరో వ్యక్తి ఎల్లం(45)లు తీసుకెళ్లినట్లు తెలిపారు. యాదవ్వ కొడుకు కృష్ణమూర్తి కోపంతో కనకయ్యను కట్టెతో తల వెనక భాగంలో కొట్టగా అతను స్పృహ తప్పిపడిపోయినట్లు తెలిపారు. దీంతో వెంటనే ఊపిరాడకుండా చేసి చంపి అనుమానం రాకుండా అక్కడే ఉన్న మామిడి చెట్టుకు వేలాదిసినట్లు తెలిపారు. ఎవరికి అనుమానం రాకుండా అర్ధరాత్రి మృతదేహాన్ని దించి లింగం, కృష్ణమూర్తి, పిండి ఎల్లం బిడ్డ కొడుకు సాయిరాజులతో కలిసి ఎర్టీగా కారులో తీసుకొని దర్గా వెళ్లే సెలవంపు శివారులో రోడ్డు పక్కన బండిపై నుంచి పడినట్లు చిత్రీకరించినట్లు తెలిపారు. ఈ క్రమంలో త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ నిందితులను ఆదివారం సాయంత్రం అరెస్టుచేసి విచారించగా హత్య చేసినట్లు అంగీకరించినట్లు తెలిపారు. నిందితుల నుంచి కారు 2 మోటార్ సైకిళ్లు, సెల్‌ఫోన్లు, హత్యకు వినియోగించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. కేసులో నిందితులను పట్టుకోవడానికి చాకచాక్యంగా వ్యవహరించిన సీఐ విద్యాసాగర్, ఎస్ఐ చంద్రయ్య, సిబ్బంది శ్రీనివాస్, బాబు, నరేష్, తిరుపతి, భాస్కర్, అశోక్, వాణి, రోహిణి పూజలను ఏసీపీ అభినందించారు.

విమాన ప్రమాదాలు మానవ తప్పిదాలే

ఐఐటీ హైదరాబాద్ సాంకేతిక అధికారి సత్యానంద్

పటాన్‌చెరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : విమానయాన భద్రతలో పెరుగుతున్న విమాన ట్రాఫిక్, మానవ తప్పిదాలు, ప్రమాదాల ప్రాబల్యం వంటి ముఖ్యమైన సమస్యలు కీలక భూమిక పోషిస్తున్నాయని, వాటిని అధిగమించేలా మనం సాంకేతికతను అభివృద్ధి చేసుకోవాలని ఐఐటీ హైదరాబాదులోని టిహాన్‌లో విశిష్ట సాంకేతిక అధికారి డాక్టర్ వెంకట సత్యానంద్ ముట్నూరి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ విభాగం ఆధ్వర్యంలో ఎయిర్ క్రాఫ్ట్ స్ట్రక్చరల్ సిస్టమ్ హెల్త్ మేనేజ్మెంట్, అడ్వాన్స్‌డ్ ఎయిర్ మొబిలిటీ అనే అంశంపై సోమవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. తక్కువ, అధిక ఎత్తులో ఉన్న ఎయిర్‌స్పేస్ ఆపరేషన్‌లకు సంబంధించిన డయాగ్నస్టిక్స్, ప్రోగ్నోస్టిక్స్ పద్ధతులపై విలువైన సూచనలు అందించారు. ఆయా సవాళ్లను అధిగమించడానికి వినూత్న పరిష్కారాల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఎయిర్ క్రాఫ్ట్ స్ట్రక్చరల్ హెల్త్ మేనేజ్మెంట్, ఎయిర్ క్రాఫ్ట్ సిస్టమ్ హెల్త్ మేనేజ్మెంట్, ఎయిర్ ట్రాఫిక్, అర్బన్ ఎయిర్ మొబిలిటీ, అడ్వాన్స్‌డ్ ఎయిర్ మొబిలిటీ వంటి కీలక రంగాలను డాక్టర్ ముట్నూరి విశదీకరించారు. అత్యంత సరళేతర విమానాల అప్సెట్ ప్రవర్తనను సంగ్రహించడం, నిజ సమజంలో ప్రమాద ప్రాంతాలను అంచనా వేయడం వంటి సమర్థవంతమైన ఎయిర్ ట్రాఫిక్ నిర్వహణకు చాలా అవసరమని ఆయన స్పష్టీకరించారు. విజయవాడలో ఇటీవల సంభవించిన ఆకస్మిక వరదలు, అందులో డ్రోన్లు పోషించిన పాత్ర, వాటి విజయాలు, పరిమితులు, స్వయం ప్రతిపత్తి సాంకేతికతల ప్రభావాన్ని ప్రదర్శించడం వంటి ఆకర్షణీయమైన కేస్ స్టడీలను ఆయన విద్యార్థులతో పంచుకున్నారు. డేటా ఉన్నప్పుడు, కృత్రిమ మేధస్సు ఉంటుందని, సమాచార యుగంలో, మీరు ఏ డేటాను ఉత్పత్తి చేయబోతున్నారు అనే ఆలోచింపజేసే ప్రశ్నతో డాక్టర్ ముట్నూరి ఉపన్యాసాన్ని ముగించారు. తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ ఆక్తర్‌ఖాన్ అతిథిని స్వాగతించి, ఇతర అధ్యాపకులతో కలిసి సత్కరించారు. డాక్టర్ నికుల్ జాని ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయగా, మాజీ విభాగాధిపతి డాక్టర్ వి.హిమబిందు వందన సమర్పణతో ముగిసింది.

డాగ్ స్క్వాడ్‌తో దుకాణాలు తనిఖీ చేసిన సిఐ

హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త : యువత తాత్కాలిక ఆనందానికి జీవితాలు నాశనం చేసుకోవద్దని హుస్నాబాద్ సిఐ కొండ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం హుస్నాబాద్ ప్రాంతాల్లోని దుకాణాలతోపాటు అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు,మత్తు పదార్థాలు కలిగిన చాక్లెట్లు అమ్మిన, రవాణా చేసిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో డాగ్‌స్క్వాడ్ సిబ్బంది,కానిస్టేబుల్లు పాల్గొన్నారు..

బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

నర్సాపూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మెదక్ జిల్లా ఇన్‌చార్జి మురళీధర్‌గౌడ్, జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అన్నారు. సోమవారం నర్సాపూర్ అసెంబ్లీలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యశాల కార్యక్రమానికి మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ జిల్లా ఇన్చార్జ్ మురళీధర్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ టీచర్స్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ ఎంతో విద్యావంతులు అయినటువంటి గ్రాడ్యుయేట్స్ టీచర్స్ ఎన్నికలలో దేశం కోసం ధర్మం కోసం పాటుపడే వ్యక్తులకు మీరు అండగా నిలిచి మీ యొక్క ఓటును టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అయినటువంటి మల్క కొమురయ్య కు, పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిలకు మీ ఓటు వేయాల్సిందిగా కోరారు. అనంతరం నూతనంగా మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన వాల్దాస్ రాధా మల్లేస్‌గౌడ్‌ను గౌడ సంఘం నాయకులు శాలూవాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ అసెంబ్లీ ఇన్చార్జ్ సులోచన, సీనియర్ నాయకులు పెద్ద రమేష్ గౌడ్, ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి చిన్న రమేష్ గౌడ్, మండల అధ్యక్షులు ఎమ్మెల్సీ ఎన్నికల కార్యశాల మండల ఇన్చార్జిలు పాల్గొనడం జరిగింది..

మాట్లాడుతున్న మురళీధర్‌గౌడ్

పతకాలు సాధించిన విద్యార్థులు

మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త: మండల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనభర్చి బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించినట్లు మండల విద్యాధికారి పుష్పవేణి తెలిపారు. విద్యార్థులు ఆదివారం భాగ్యనగరంలోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన అండర్-14 ఇంటర్నేషనల్ ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ - 2025 పోటీలలో మండల పరిధి మిర్జాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు కటాఫ్(ఫామ్)కు సంబంధించిన విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ పోటీలలో కె రేణుక బంగారు పతకం సాధించగా, కావ్య, అనూష రజత పతకాలు, నందిని,రజిత కాంస్య పతకాలు సాధించినట్లు ఆమె తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనభర్చిన పతకాలు సాధించిన విద్యార్థులను ఆమె అభినందించిన సన్మానించారు.

ఓటు చాలా విలువైనది

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త: దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన హక్కు ఓటు అని, మనకు నచ్చిన వారిని పాలకులుగా ఎన్నుకునే అవకాశం కల్పిస్తుందని సాంస్కృతిక కళాకారుల బృందం సభ్యులు మండల పరిధి కొర్విపల్లిలో ఆట,పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కళాకారుల బృందం పేర్కొంది.

రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం ఉండాలి : ఎమ్మెల్యే

చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరికి రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం ఉండాలని మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. సోమవారం మడల పరిధి సూరారం గ్రామంలో రేణుకా ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే రోహిత్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గిఉండాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సాన సత్యనారాయణ, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గంగా నరేందర్, కాంగ్రెస్ నాయకులు రాజ్‌కుమార్‌గౌడ్,పవన్ గౌడ్, సిద్దిరాములు, మోహన్ నాయక్, బోయిని అరుణ,నిరజ,ఉదయ్ తదితరులున్నారు.

మ్యాదరి లక్ష్మవ్వ కుటుంబానికి ఆర్థిక సాయం

రామాయంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : మండలంలోని రాయిలాపూర్ గ్రామానికి చెందిన మ్యాదరి లక్ష్మమ్మ మరణించడం జరిగింది. ఇది తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్ మృతురాలు కుటుంబానికి 4వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థికసాయం చేసినందుకు గట్టు ప్రశాంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కొమీరె లాజర్, గట్టు రాజు, రమేష్, మహేందర్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కారు, బైక్ ఢీకొని ఒకరు మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : ఎదురెదురుగా వస్తున్న కారు, బైక్‌ను ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్రగాయాలయ్యాయి.స్థానికుల కథనం ప్రకారం...రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలోని రైల్వేస్టేషన్ ప్రాంతానికి చెందిన సల్లావొద్దిన్(40) మండలంలోని కాట్రియాల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. రోజులాగే ఉద్యోగానికి వెళ్లిన సల్లావొద్దిన్ సాయంత్రం స్వగ్రామానికి బైక్‌పై వస్తున్నాడు. మెదక్-రామాయంపేట రహదారి తొనిగండ్ల గ్రామ శివారులోకి రాగానే రామాయంపేట నుండి మెదక్‌కు వెళ్తున్న కారు ఒక్కసారిగా ఢీకొట్టింది. బైక్‌పై వస్తున్న ఇద్దరు రోడ్డుపై పడడంతో సల్లావొద్దిన్‌కు తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అంబులెన్స్‌కు సమాచారం అందించగా వెంటనే స్పందించిన రామాయంపేట 108 సిబ్బంది క్షతగాత్రులకు రామాయంపేట ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం సల్లావొద్దిన్‌ను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి 9 గంటల ప్రాంతంలో మృతి చెందినట్లు తెలిపారు. గాయాలైన మరొకరికి చికిత్స అందిస్తున్నారు. అందరితో కలుపుగోరుగా ఉంగే సల్లావొద్దిన్ మృతి చెందిన వార్త తెలుసుకున్న అక్కన్నపేట గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి.

కరీంనగర్ తరలివెళ్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

కరీంనగర్ తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

బెజ్జంకి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ కాంగ్రెస్‌పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ నరేందర్ రెడ్డి సోమవారం కరీంనగర్‌లో నామినేషన్ దాఖాలు చేయడంతో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఎంసిసి డైరెక్టర్లు బండిపల్లి రాజు,మచ్చ కుమార్, పుల్లి సంతోష్, యువజన విభాగం అధ్యక్షులు కర్రావుల సందీప్, బిసిసెల్ అధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకటి రాములు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కుంట శ్రీనివాస్, చంద్రయ్య, బండోజు సత్యం తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి

సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ధూళిమిట్ట (మద్దూరు), ఫిబ్రవరి 10,ప్రభాతవార్త : స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ నాయకులన్నారు. సోమవారం మద్దూరు మండలంలోని వంగపల్లి గ్రామంలో కార్యకర్తల, నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకుని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో చేర్యాల ఎఎంసి వైస్ చైర్మన్ కామెడి జీవన్‌రెడ్డి, పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మేక మల్లేశం, నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, పుట్ట శ్రీధర్‌రెడ్డి, ముస్త్యాల మనోహర్, తోడేంగల భాస్కర్, రామడుగు బాలరాజు, బోయిని శ్రీనివాస్, దొంతి రాజిరెడ్డి, ఎర్రబచ్చల భీమయ్య, చల్ల లక్ష్మీనరసింహారెడ్డి, ఎర్రబచ్చల గణేష్, పండుగ వేణు, తిరుపతిగౌడ్, కొమురేరాజు, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవిద్యాధరి క్షేత్రంలో వైభవంగా వార్షికోత్సవ వేడుకలు

వర్గల్, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త): ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో సోమవారం వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, అలంకరణ, చండీ హోమం తదితర కార్యక్రమాలను ఘనంగా జరిగాయి. వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని శ్రీవిద్యాసరస్వతి క్షేత్రంతోపాటు శ్రీశనైశ్చర, శ్రీలక్ష్మీగణపతి, శ్రీకళ్యాణ వెంకటేశ్వర, శ్రీసుబ్రహ్మణ్య, శ్రీశంభులింగేశ్వర ఆలయాలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి మాట్లాడుతూ ఆలయాలకు పుట్టినిల్లుగా వర్గల్ శంభుగిరి కొండలు విశేష ప్రాచుర్యం పొందినట్లు పేర్కొన్నారు. నిత్యం అమ్మవారి నామస్మరణతో మార్మోగుతుండగా, ఆధ్యాత్మిక వాతావరణం వెల్లువిరుస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరిలో భగవన్నామస్మరణ, ఆధ్యాత్మిక చింతన అలవర్చడం తమ లక్ష్యమని అన్నారు. గత 34 సంవత్సరాలుగా శ్రీ విద్యాధరి అమ్మవారు భక్తుల పాలిట కొంగుబంగారంగా, చదువుల తల్లిగా, కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా ప్రసిద్ధిచెందగా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు విశేష సేవలందిస్తూ తరిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు పొద్దుటూరి నరసింహారావు, దాచేపల్లి వెంకటకృష్ణారావు, బొమ్మిడాల సత్యనారాయణ, గంగా శ్రీనివాస్‌గుప్త, ఇర్రి మల్లారెడ్డి, గంగిశెట్టి సుధాకర్‌గుప్త, నూక బిక్షపతిగుప్త, రేణిగుంట శ్రీనివాస్‌గుప్త, రంగయ్యగుప్త, దోసపాటి లక

సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

న్యాల్‌కల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: మండల పరిధిలోని మల్గి గ్రామ శివారులోని మల్లన్న ఆలయ నుంచి మల్గి గట్టు వరు దాతల సహకారంతో సిసి రోడ్డు నిర్మాణానికి సోమవారం శ్రీకారం చుట్టినట్లు గ్రామ తాజీ మాజీ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు, మల్లన్న ఆలయ కమిటి అధ్యక్షుఉ జొట్గొండ మారుతి తెలిపారు. సిసి రోడ్డు నిర్మాణానికి సహకరించిన దాతకు ఆలయ కమిటి అధ్యక్షులు జెట్గొండ మారుతి, బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు సిద్దారెడ్డి, బిఆర్ఎస్ యువ నాయకులు మహేష్,నగేష్, ఆకాష్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

సొంత నిధులతో పాఠశాల భవనం నిర్మాణం

-భూమి పూజ చేసి శ్రీకారం చుట్టిన మాజీ ఎంపిపి నారాయణరెడ్డి

పాఠశాల భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

జహీరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని సొంత నిధులతో మంలంలోని చిరాగ్‌పల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల భవన పునర్‌నిర్మాణానికి మాజీ ఎంపిపి అధ్యక్షులు ఎస్ నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్లిమెంట్ నాయకులు డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి సోమవారం భూమి పూజ నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి మాట్లాడుతూ చిరాగ్‌పల్లిలో శిథిలావస్తకు పాఠశాల భవనం చేరుకుందని, దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు దిన దిన గండంగా నిత్యం పాఠాలు భోదిస్తూ భయం గుప్పిట్లో పాఠశాల సమయాన్ని దాటవేస్తున్నట్లు గుర్తించి సొంత నిధులతో పాఠశాల భవనాన్ని నిర్మించేందుకు ముందుకు వచ్చామన్నారు. సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధరెడ్డి, సొంత ఫౌండేషన్ సహాయంతో పాఠశాల భవనాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. 2025-26 విద్యా సంవత్సర ప్రారంభం నాటికి భవన నిర్మాణం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామన్నారు. పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి, కాంగ్రెస్ నాయకులు ఎస్.నారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పి నరసింహారెడ్డి, జహీరాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, కాంగ్రెస్ నాయకులు ఎంజి రాములు యాదవ్, గౌని శివకుమార్,, మొబిన్, జమ హర్షద్ పటేల్, శుక్లవర్ధన్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ నరసింహారెడ్డి, నాయకులు కే భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: పెద్దశంకరంపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌గా పూజ, డిప్యూటీ కలెక్టర్‌గా రాఘవి, డీఈవోగా రాధిక, డిప్యూటీ డిఈవోగా అయేషా, ఎంఈవోగా నాగలక్ష్మి, ప్రధానోపాధ్యాయులుగా కీర్తన, ఉపాధ్యాయులుగా సరళ, మానస, అఖిల, శ్రీవల్లిలు వ్యవహరించారు. కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు వెంకటేశం పర్యవేక్షించారు. ఉపాధ్యాయులు నాగవేణి, రాధిక, అశ్విని, సిద్ధిరాములు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: మండలపరిధిలోని మల్కాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ప్రసూన, శేఖర్ గౌడ్, శ్రీనివాస్, పాండురంగం, కిషోర్‌లు ఇటీవలే బదిలీపై వివిధ పాఠశాలలకు వెళ్లారు. ఈ క్రమంలో వీరిని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విఠల్, ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లినవారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విఠల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్‌లను బహూకరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుష్మ, ఉపాధ్యాయులు స్రవంతి, ఆనంద్, సుధీర్, ప్రవీణ్, కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో వెల్దుర్తి విద్యార్థికి మూడోస్థానం

వెల్దుర్తి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: జిల్లా కేంద్రం మెదక్‌లో జరిగిన జిల్లాస్థాయి భౌతిక రసాయన టాలెంట్ టెస్ట్‌లో వెల్దుర్తి ఉన్నత పాఠశాలకు చెందిన జెగ్గ శ్రీచరణ్ (పదవ తరగతి) మూడవ స్థానంలో నిలిచి బహుమతి పొందాడు. జిల్లా విద్యాశాధికారి రాధాకిషన్ చేతుల మీదుగా బహుమతి అందుకోవడం జరిగింది. జిల్లా స్థాయిలో బహుమతి పొందిన విద్యార్థికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సాంబయ్య, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ఇందుకు కృషిచేసిన ఉపాధ్యాయులు వెంకట స్వామి, చార్లెస్, అమూల్యలను అభినందించారు.

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక దిగుబడులు

వెల్దుర్తి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు అధిక దిగుబడి పొందచ్చని మెదక్ ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ కృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన వెల్దుర్తి నుండి ఎలుకపల్లి శివారులో గల సత్యనారాయణకు చెందిన వ్యవసాయ భూమిలో సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 920 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందని అన్నారు. సుమారు జిల్లాలోని 20 మండలాల్లో ఆయిల్ ఫామ్ సాగును కొనసాగిస్తున్నామన్నారు. అందుకు రైతులు కొన్ని సూచనలు పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.

బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయానికి కృషి చేయండి

మాజీ ఎంపి బిబి పాటిల్



మాట్లాడుతున్న మాజీ ఎంపి బిబి పాటిల్

జహీరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: ఫిబ్రవరి మాసంలో జరిగే మెదక్, నిజాంబాద్, కరీంనగర్ అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు జరిగే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అసవరం ప్రతికార్యకర్తపై ఉందని మాజీ ఎంపి బిబి పాటిల్, ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇంత రామచంద్రరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పద్మశాలి భవన్‌లో ఏర్పాటు చేసిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల సన్మాహక సమావేశంలో బిబి పాటిల్, రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సి.అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొమురయ్య బరిలో ఉన్నారని, ఇరువురికి పెద్దఎత్తున మద్దతు పలకాలని సూచించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముందుచూపుతో దేశంలో కొనసాగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల సందర్భంగా చేసిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారని విమర్శించారు.

ఈ కార్యక్రమం లో బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి, బిజెపి నాయకులు సుభాష్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నౌబాద్ జగన్, మల్లికార్జున్ పాటిల్, శ్రీనివాస్‌గుప్తా, టి.కృష్ణారెడ్డి, విజేందర్ రెడ్డి, పూల సంతోష్, రమేష్‌రెడ్డి, అరుణ కౌలాస్ తదితరులు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెలో పాల్గొన్న ప్రజలు

డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ప్రాణాలు అర్పిస్తాం

-నల్లవల్లి గ్రామ ప్రజలు

గుమ్మడిదల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: నల్లవల్లి గ్రామ యువకులు డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా సోమవారం నిరవధిక సమ్మె నిర్వహించారు. ఆరవ రోజు కొనసాగుతున్న ఈ ధర్నాలో వారు మాట్లాడుతూ ప్రజలు, ఆడ, మగ, యువతి, యువకులు, వృద్ధులు, విద్యార్థులు అందరూ కలిసికట్టుగా పనులను పక్కనపెట్టి భవిష్యత్ తరాలను కాపాడుకోవడానికి ప్రాణ త్యగానికైనా సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇకనైనా పచ్చని పల్లెటూర్లను చెత్తకుప్పగా మార్చకుండా డంపింగ్‌యార్డ్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. లేనిఎడల రాబోయే రోజుల్లో పూర్తి వ్యతిరేకంగా ప్రభుత్వానికి పనిచేస్తామని, రైతు తలుచుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా జెఏసి ఏర్పాటు

-జెఏసి చైర్మన్ జైపాల్‌రెడ్డి

మాట్లాడుతున్న జైపాల్‌రెడ్డి

గుమ్మడిదల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా జేఏసీని ఏర్పాటు చేశారు. చైర్మన్‌గా జైపాల్‌రెడ్డి నియామకమయ్యారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో ఏర్పాటు కానున్న డంప్ యార్డు కారణంగా నర్సాపూర్ పట్టణంతో పాటు పలు గ్రామాలలో నీటి, వాయు కాలుష్యం కారణంగా అనారోగ్య పరిస్థితులు ఎదురవుతాయని, భావి తరాల కోసం గుమ్మడిదలలో కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా డంప్ యార్డుకు వ్యతిరేకంగా జేఏసీ ఏర్పాటు కావాలని ప్రజలు కోరుకోవడం జరిగిందని, ఆ దిశగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, ఇకనుంచి ఏ కార్యక్రమాలు జరిగినా జేఏసీ ఆధ్వర్యంలోనే జరుగుతాయని, ఎక్కడ ఏ కార్యక్రమాలు జరిగినా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మండల ప్రజలందరినీ జేఏసీలో భాగస్వామ్యం చేస్తూ ప్రతి గ్రామం నుండి ఇద్దరు లేదా నలుగురు అభ్యర్థులను నియమిస్తూ తాము చేస్తున్న, చేయనున్న ప్రయత్నాలు తెలిపి, వారి అభిప్రాయాలు కూడా తీసుకొని లక్ష్యం సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మద్దుల బాల్‌రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, చిమ్ముల నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భిక్షపతి, గ్రామస్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దత్తగిరి పీఠానికి అరుదైన గౌరవం

-జూన అఖాడ మహామండలేశ్వరగా సిద్ధేశ్వర స్వామి

ఝరాసంగం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామంలోని శ్రీ దత్తగిరి ఆశ్రమానికి అరుదైన గౌరవం దక్కింది. ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న మహాకుంభమేళాలో మఠాధిపతులు పీఠాధిపతులు పాల్గొన్నారు. ఇందులో శంకరాచార్యులు స్థాపించిన అఖాడ ఒకటి, అఖాడకు తెలంగాణ రాష్ట్రం నుంచి మహామండలేశ్వర అధిపతిగా బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి డాక్టర్ హంత్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్‌ను జున అఖడ అధిపతి ఆచార్య శ్రీ 1008 అవదేశానందగిరి మహారాజ్ సంబంధిత మఠాధిపతులు,అధికారులు సిద్ధేశ్వరనందగిరి మమారాజ్‌ను ఎంపికచేసి 1008 బిరుదుతోపాటు మహా మండలేశ్వర్‌గా పట్టాభిషేకం నిర్వహించారు. పట్టాభిషేకం అందుకున్న సిద్ధేశ్వరానంగిరి మహారాజ్‌ను ఆయా పీఠాధిపతులు, భక్తులు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



దత్తగిరి ఆశ్రమంలో హోమాల్లో పాల్గొన్న సిద్ధేశ్వరానందగిరి మహారాజ్

విజేతలకు బహుమతులు అందిస్తున్న ఏడి జనార్దన్‌రావు, ఎంఈవో తారాసింగ్

జంతు సంక్షేమంపై అవగాహన సదస్సు

నర్సాపూర్ ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : జంతు హింస నివారణ సంఘం, పశుసంవర్ధక శాఖ మెదక్ ఆధ్వర్యంలో సోమవారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నీ విద్యార్థులకు పశు పోషణ ప్రాముఖ్యతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలతో పాటు జంతు సంక్షేం పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పశుసంవర్ధక శాఖ ఏడి జనార్దన్‌రావు, మండల విద్యాధికారి తారాసింగ్ ప్రధానోపాధ్యాయులు విఠల్ బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంతు సంక్షేమంలో విద్యార్థుల పాత్ర కీలకమని జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధుల నివారణ తీసుకోవలసిన పలు చర్యలను విద్యార్థులకు వారు తెలియజేశారు అదేవిధంగా రేబిస్ వ్యాధి నివారణపై విద్యార్థులు తీసుకోవలసిన పలు జాగ్రత్తలను వివరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సామ్యానాయక్, వీరేశం, పశుసంవర్ధక సిబ్బంది రామకృష్ణ, గోవర్ధన్,ఇక్బాల్ విద్యార్థులు తదితరు పాల్గొన్నారు

బిజెపి అధికారంలోకి వస్తే మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేస్తాం

మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి



మాట్లాడుతున్న బిజెపి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

జహీరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే మైనార్టీ రిజర్వేషన్లను రద్దుచేస్తామని ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎంపి బిబి పాటిల్ అన్నారు. పట్టణంలోని పద్మశాలి భవన్‌లో సోమవారం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అభద్రభావనకు గురయ్యాయరని, దీంతో తెలంగాణను విడిచి ఇతర రాష్ట్రాల్లో పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బిసి కులగణన తప్పులతడకగా ఉందని, గతంలో కంటే బిసిల జనాబా తగ్గించి చూపిందని మండిపడ్డారు. బిసి రిజర్వేషన్‌లలో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం బిసిలకు అన్యాయం చేయడం కాదా అని నిలదీశారు. ఎన్నికల సందర్భంగా చేసిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి దుర్గాభవాని వార్షికోత్సవ ఉత్సవాలు

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త: మండల పరిధి జంగరాయిలో నేటి(మంగళవారం) నుండి శ్రీదుర్గాభవాని వార్షిక మహోత్సవాలు జరుగనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటి తెలిపింది. 11వ తేది మంగళవారం దర్గా భవాని, పాపమ్మ అమ్మవార్ల విశేష పంచామృత అభిషేకం, గణపతి పూజ, పుణ్యవచనం, నవగ్రహ పూజ, దుర్గా హోమం, 12 తేది బుధవారం సాయంత్రం 6 గంటలకు బోనాల ఊరెగింపు, 13వ తేది గురువారం అన్నధానం, ఒగ్గు కథలు వంటి కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ తెలిపింది. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్, శ్రీనివాస్, రాజు, శ్రీశైలం, రామకృష్ణారెడ్డి, యాదగిరిలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

జహీరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: డివిజన్ ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు డివిజన్‌లో పనిచేస్తున్న విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమక్షంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ అధ్యక్షుడిగా వవి రాహుల్, కార్యదర్శిగా ఆర్ సాయినాథ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మొగులప్ప, అడిషనల్ కార్యదర్శిగా ఎన్ ప్రవీణ్, కోశాధికారిగా రాములు, ఉపాధ్యక్షులుగా కిరణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

డివిజన్ విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల నూతన కార్యవర్గం

డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా కొనసాగుతున్న నిరసనలు

గుమ్మడిదల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: మండల కేంద్రంలో రైతు ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) ఆధ్వర్యంలో సోమవారం ప్యారానగర్‌లో డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు,యువకులు, రైతులు మాకొద్దు డంపింగ్ యార్డ్ అంటూ నినాదాలతో మండల కేంద్రంలో వీధి వీదికీ ర్యాలీ నిర్వహించారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటువల్ల రైతులకు, అటవిలోని వణ్య ప్రానులకు తీవ్ర నష్టం అంటూ నినాదాలు చేస్తూ గ్రామ గ్రామాన వీధులలో పర్యటించారు. వెంటనే డంపింగ్ యార్డును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ నుండి మా ప్రాంత ప్రజలను కాపాడుకోవడం కోసం, డంపింగ్ యార్డ్ వల్ల మా పిల్లలా భవిష్యత్తును కోల్పోతామని, అలాంటి పరిస్థితులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకొని డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని ఆపేయాలని కోరారు. లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో ఏక వాక్య తీర్మాణం పేరుతో డంపింగ్ యార్డ్‌కి వ్యతిరేకంగా పోస్టల్ బాక్స్ ఏర్పాటు డంపింగ్ యార్డ్‌ను నిర్మూలించే వరకు ఉద్యమం ఆపమని గ్రామస్థులు తేల్చి చెప్పారు. మహిళలు, విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలు సమిష్టిగా పోరాడి డంపింగ్ యార్డు నిర్మాణం చేయొద్దంటూ మూక్కుముడిగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల జేఏసీ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, యువకులు, వర్తక రైతు సంఘాలు, అన్ని కుల సంఘాలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రాజారామ్ తండాలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

రాజారామ్ తండాలో కరపత్రం ఆవిష్కరణ

కంగ్టి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: మండలపరిధిలోని రాజారామ్ తండాలో సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం సేవాలాల్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రమేష్‌చౌహాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్‌చౌహాన్ మాట్లాడుతూ ఈ నెల 14న నారాయణఖేడ్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి జయంతి ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గిరిజనులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సెలవు దినంగా ప్రకటించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ నెల 15న తండావాసులు భోగ్‌బండార్‌ను నిర్వహించి ప్రసాదాన్ని వితరణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు కర్ర రమేష్‌చౌహాన్, ఏతవత్ రవీందర్‌నాయక్, పరశురాం రాథోడ్‌చౌహాన్, కర్ర లక్ష్మణ్‌నాయక్, కుర్ర రవీందర్ నాయక్, కర్ర అర్జున్, రాథోడ్ జయపాల్ రాథోడ్ మోహన్, బంజారా మండల మాజీ అధ్యక్షులు జావ్ జీవన్, తాజా మాజీ సర్పంచ్ పల్లవవి పర్శురామ్, మణిరం, ధుమనాయక్, దేవదాస్, జాదవ్ రవీందర్, జాదవ్ చందర్, మోతిలాల్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

మనూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: మండల పరిధిలోని కమలాపూర్ గ్రామానికి చెందిన రాజేందర్‌రావు నూతనంగా నిర్మించిన గృహంలోకి గృహ ప్రవేశ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొని రాజేందర్‌రావు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, మాజీ సర్పంచ్‌లు మస్నాజీరావు, అమృత్‌రావు, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ్, ప్రశాంత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేత

కొల్చారం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరారెడ్డి తనవంతు సహాయం అందజేస్తున్నారు. సోమవారం కొల్చారంమండలం చిన్నఘనపూర్ గ్రామానికి చెందిన దన్నారం పోచయ్య, రాజయ్య దంపతుల కుమార్తె నందిని వివాహానికి పుస్తెలు, మెట్టలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఘనపూర్ హరీష్, ఘనపూర్ బూత్ అధ్యక్షులు నాయకోటి గోవర్ధన్, బీజేపీ నాయకులు అంజాగౌడ్, బాబాగౌడ్, బూత్ ప్రధాన కార్యదర్శి బి. మల్లేష్, కొత్త కిరణ్, దేవు కిసాన్, దెబ్బనూరి మల్లేష్, బీజేవైఎం నాయకులు పుల్లబోయిన పెంటయ్య తదితరులు ఉన్నారు.

గుమ్మడిదల జెఏసికి అంబేద్కర్ సంఘం విరాళం

గుమ్మడిదల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా ఏర్పడిన మండల జేఏసీకి గుమ్మడిదల అంబేద్కర్ సంఘం తరుపున 5,000 రూపాయల విరాళాన్ని అధ్యక్షులు తుడుం రవి చేతుల మీదుగా జేఏసీ చైర్మన్ జైపాల్ రెడ్డికి సోమవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా నగరం చెత్త డంపింగ్ యార్డు నల్లవల్లి ప్రాంతం ప్యారానగర్‌లో ఏర్పాటుకు వ్యతిరేకంగా ఏర్పడిన జేఏసీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా అన్ని సంఘాల కలిసికట్టుగా ముందుకు వచ్చి డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడుతున్నారని, కలిసి ఉంటే ఎంతటి మహత్కర కార్యమైన చేయవచ్చని, అందరూ కలిసికట్టుగా మండల వ్యాప్తంగా ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని తక్షణమే ప్రభుత్వం విరమించే విధంగా కార్యక్రమాలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తులసీదాస్, ఉదయ్‌కుమార్, కరుణాకర్, చిమ్ముల నరసింహారెడ్డి, పోర్కుగారి శ్రీనివాస్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, పడమటి లక్ష్మారెడ్డి, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

పారిశ్రామికవాడ ఏర్పాటుకు అసైన్డ్ భూముల పరిశీలన

భూములను పరిశీలిస్తున్న గిర్ధవార్ ధన్‌సింగ్, సర్వేయర్ నరసింహులు

వెల్దుర్తి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: మాసాయిపేట మండలంలోని అచ్చంపేట, హకీంపేట గ్రామాల పరిధిలో గల అసైన్డ్ భూముల్లో పారిశ్రామికవాడ ఏర్పాటు కోసం మాసాయిపేట తహశీల్దార్ జ్ఞానజ్యోతి ఆధ్వర్యంలో గిర్ధవార్ ధన్‌సింగ్, సర్వేయర్ నరసింహులు ఆధ్వర్యంలో అచ్చంపేట గ్రామ పరిధిలోగల 416.20 ఎకరాల అసైన్డ్ భూముల రికార్డుల పరిశీలన పూర్తి చేశారు. ఇందులో 70 మంది రైతులకు చెందిన భూముల రికార్డులు అవకతవకలు ఉన్నందున సవరించడానికి నోటీసులు ఇచ్చామని తాసిల్దార్ జ్ఞానజ్యోతి తెలిపారు. మేడ్చల్, సిద్దిపేట టీజీఐఐసీ జోనల్ అధికారి, తూప్రాన్ ఆర్డీవో ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు త్వరలోనే హకీంపేట గ్రామ పరిధిలో గల 160 ఎకరాల భూసేకరణ కోసం కార్యచరణ చేపడతామని తహశీల్దార్ జ్ఞానజ్యోతి చెప్పారు.

డంపింగ్ యార్డు పనులను నిలిపివేయాలి

అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి..

నర్సాపూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : నర్సాపూర్ అడవి ప్రాంతంలో ప్యారా నగర్ శివారులో ఏర్పాటు చేస్తున్న డంపు యార్డ్ పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నర్సాపూర్ అఖిలపక్షం ఆధ్వర్యంలో నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డికి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అ